www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

సంపుటి - 2 సంచిక -141 గురువారం 1 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం

**ప్రమాణం చేయించిన హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే**
**హాజరైన సీఎం రేవంత్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**
**పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు**



హైదరాబాద్ జులై 31, జర్నలిస్టు జర్నీ న్యూస్:
తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే ప్రమాణ స్వీకారం చేయించారు. గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.
జిష్ణుదేవ్ వర్మ 1957 అగస్ట్ 15న జన్మించారు. రామజన్మభూమి ఉద్యమం సమయంలో బీజేపీలో చేరారు. 2018-2023 మధ్య త్రిపుర ఉపముఖ్యమంత్రిగా పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కూడా పని చేశారు. జిష్ణు దేవ్ వర్మ త్రిపుర రాజకుటుంబానికి చెందిన వ్యక్తి.

# ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం



**సభలో గందరగోళం**
**మధ్యనే బిల్లు పాస్**
**అనంతరం సభను నేటికి వాయిదా వేసిన స్పీకర్**



## రేవంత్‌కు కెసిఆర్ ఫోబియా

పదేళ్ల పనుల్లో కెసిఆర్ ఉన్నారు
ఆయన ఆనవాళ్లను చెరిపేయలేరు
అసెంబ్లీలో కెటిఆర్ విమర్శలు 2లో.




## కేరళను ముందే హెచ్చరించాం..

**కేంద్ర హోంమంత్రి అమిత్ షా**

2లో.

## రుణమాఫీ పూర్తిగా ఎందుకు అమలు చేయడం లేదు?


దగా చేయడంలో భారాస, కాంగ్రెస్ ఒక్కటే
రైతులకు అండగా భాజపా
'ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతు' పోస్టర్ విడుదల చేసిన కిషన్‌రెడ్డి



'ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతు' పోస్టర్‌ను విడుదల చేస్తున్న కిషన్‌రెడ్డి.

2లో.

## యూపీఎస్సీ కొత్త ఛైర్ పర్సన్ ప్రీతి సుడాన్



2లో.

**2025 ఏప్రిల్ 29 వరకు యూపీఎస్సీ ఛైర్ పర్సన్ గా కొనసాగనున్న ప్రీతి సుడాన్**
**ప్రీతి సుడాన్ 1983 బ్యాచ్ ఆంధ్రా క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి**

## అసెంబ్లీలో రేవంత్, సబితా లడాయి



**రేవంత్ వ్యాఖ్యలపై సభలో మంటలు**
పోడియం ముందు బైఠాయించిన మహిళా ఎమ్మెల్యేలు

# మహేష్ కో ఆపరేటివ్ బ్యాంక్‌లో ఇడి సోదాలు

హైదరబాద్(ప్రజావినికిడి, :

హైదరబాద్‌లోని మహేష్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో ఇడి సోదాలు నిర్వహించింది. బ్యాంకుకు సంబంధించిన ఆరు కీలక ప్రాంతాల్లో ఏక కాలంలో తనిఖీలు చేశారు. తనిఖీలు నిర్వహిస్తున్న ఇళ్లల్లో మహేష్ బ్యాంక్ చైర్మన్ రమేష్ కుమార్, ఎండి పురుషోత్తం దాస్, సిఇఒ, డైరెక్టర్ల ఇళ్లతో పాటు సోలిపురం వెంకట్ రెడ్డి ఇళ్లల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. మహేష్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో రూ.300 కోట్ల నిధుల గోల్‌మాల్‌పై హైదరాబాద్ సిటీ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఇడి విచారణ ప్రారంభించినట్లుగా సమాచారం. అనర్హులకు రుణాలు ఇచ్చి హవాలా ద్వారా డబ్బులు మళ్లించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మహేష్ కోఆపరేటివ్ బ్యాంక్ ఇతర రాష్ట్రాల్లోనూ సేవలు అందిస్తోంది. అయితే అయితే బ్యాంకులో రుణాల వ్యవహారం వివాదాస్పదమవుతోంది. కంపెనీలోని వాటాదారులు ఇతరులతో కుమ్మక్కయి పెద్ద ఎత్తున రుణాలను




అనర్హులకు ఇస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ లో కొంత మంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేశారు. ఈ విషయంపై ఇడికి సమాచారం వెళ్లడంతో సోదాలు నిర్వహించారు. మహేష్ బ్యాంక్ వ్యవహారం మొదటి నుంచి వివాదాస్పదంగానే ఉంది. గతంలో ఆ సంస్థ సైబర్ సెక్యూరిటీని పట్టించుకోలేదు. ఈ కారణంగా సైబర్ దాడులు జరిగాయి. నైజీరియా నుంచి సైబర్ దాడులు జరిగి నడబ్బులు ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. ఆ సమయంలో హైదరాబాద్ సైబర్ పోలీసులు అసలు విషయం తేల్చేశారు. మహేశ్ బ్యాంక్ యాజమాన్యం సైబర్ సెక్యూరిటీపై నిర్లక్ష్యం చేసిందని, అందువల్లే సర్వర్ హ్యాక్ చేసి నగదు పెద్ద ఎత్తున ట్రాన్స్ ఫర్ జరిగిందని దర్యాప్తులో తేలింది. నైజీరియన్ హ్యాకర్లు మొదట బ్యాంకు ఉద్యోగులకు మెయిల్స్, మెస్సేజ్ లు పంపి తరువాత బ్యాంకు సర్వర్‌లోకి చొరబడి పలు ఖాతాలకు కొల్లగొట్టిన నగదును ట్రాన్స్ ఫర్ చేశారు. హైదరాబాద్ సైబర్ పోలీసులు నేరుగా ఆర్బీఐ గవర్నర్ కే ఫిర్యాదు చేశారు. సైబర్ సెక్యూరిటీని పట్టించుకోని బ్యాంకు లైసెన్సును రద్దు చేయాలని సైతం ఆర్బీఐకి సూచించారు. అయితే చట్టపరంగా ఒక బ్యాంకు లైసెన్స్ రద్దు చేయడం సాధ్యం కాదని మహేశ్ బ్యాంకుకు ఆర్బీఐ భారీ జరిమానా విధించింది. బ్యాంకు నిర్లక్ష్యం కారణంగా డిపాజిటర్లు, ఖాతాదారుల వివరాలతో పాటు బ్యాంకు ఖాతా ఖాళీ అయ్యే అవకాశం ఉందని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని గట్టిగా మహేశ్ బ్యాంకు నిర్వాహకులను ఆర్బీఐ మందలించింది. ఆ తర్వాత ఇప్పుడు రుణాల స్కామ్ వెలుగు చూడటం సంచలనంగా మారింది.

# తెలంగాణలో రైతురుణ మాఫీ హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో రాహుల్ పోస్ట్




న్యూఢిల్లీ, జులై 31, ప్రజావినికిడి:
తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడంపై రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు . ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణలో మరో ఎన్నికల హామీని నెరవేర్చామని పోస్ట్ చేశారు. 'తెలంగాణలో రైతులకు మళ్లీ శుభాకాంక్షలు. మన ఎన్నికల హామీ ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రుణమాఫీ రెండవ విడతను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. రాష్ట్రంలోని 6.4 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1.5 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేసి వారిని ఆదుకుంది. ఒక వైపు బీజేపీ దేశవ్యాప్తంగా రైతులను అప్పుల ఊబిలో కూరుకునేలా చేయడమే కాకుండా ఎంఎస్‌పీకి చట్టబద్ధత కూడా కల్పించడం లేదు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రతి సందర్భంలోనూ రైతు కుటుంబాలకు సహాయం అందించడానికి కృషి చేస్తుంది. ఎఔఆఎం కూటమి భారత దేశ రైతులకు ఓ÷ూఖ పైన చట్టపరమైన హామీ ఇచ్చి, రుణ విముక్తులను చేస్తుందని ఎక్స్‌లో రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రైతు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీకి కట్టుబడి.. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పక్రియను ప్రారంభించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తామని అన్నారు. అన్నట్లుగానే తొలి విడత రుణమాఫీ పక్రియను జులై 18న ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం. తొలి విడతలో రూ. 1 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేశారు. అర్హులైన 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,098 కోట్లు జమ చేశారు. రెండో విడతలో భాగంగా 6,40,223 మంది రైతులకు రూ. 6190.01 కోట్లు విడుదల చేశారు. మొత్తం రెండు విడతల్లో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 17.75 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 12,224 కోట్లు జమ చేసి రైతు రుణాలు మాఫీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఆగష్టు 15వ తేదీ నాటికి రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

# రేవంత్‌కు కెసిఆర్ ఫోబియా


హైదరాబాద్ జులై 31, ప్రజావినికిడి:
గత పదేండ్లలో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారు. చేరిపేయలేని, తుడిపేయలేని, దాచెయ్యలేని ఆనవాళ్లు కేసీఆర్ ఆనవాళ్లు. ఎలా చెడిపేస్తారు కేసీఆర్ ఆనవాళ్లను అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.కాళేశ్వరం జలసవ్వడిలో కేసీఆర్.. కాకతీయ చెరువు మత్తడిలో కేసీఆర్.. భగీరథ నల్ల నీళ్లలో కేసీఆర్.. పాలమూరు జలధారల్లో కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్.. గురుకుల బడిలో కేసీఆర్.. యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్.. విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్.. మెడికల్ కాలేజీల వైద్య విద్య విప్లవంలో కేసీఆర్.. కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్.. కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్.. మీరు కూర్చున్న సచివాలయపు సౌధ రాజసంలో కేసీఆర్.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ సృజనలో కేసీఆర్.. వ్యూహాత్మక రహదారుల దర్జాలో కేసీఆర్.. ప్రపంచంలోని అతి పెద్ద అంబేద్కర్ విగ్రహ మెరుపుల్లో కేసీఆర్.. అమర దీపం ఆశయల్లో కేసీఆర్.. అని కేటీఆర్ పేర్కొన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించే ప్రయత్నం చేశారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించడం కాదు.. అభిశంసించాలి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించాలని కేటీఆర్ నిలదీశారు. చక్కటి బ్జడెట్ ప్రవేశపెట్టాం.. మమ్మల్ని అభినందిస్తారేమో అని అనుకున్నట్టు భట్టి విక్రమార్క మాట్లాడుతున్నారు. ఎందుకు అభినందించాలి..? ఏం చూసి అభినందించాలి..? ఆరు నూరైనా ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పినందుకు అభినందించాలా..? డిక్లరేషన్లకు దిక్కు మొక్కు లేకుండా చేసినందుకు అభినందించాలా.? 420 హామీలను తుంగలో తొక్కినందుకు అభినందించాలా..? అభినందించడం కాదు మిమ్మల్ని అభిశంసించాలి. మన దగ్గర రీకాల్స్ సిస్టం లేదు కాబట్టి ఈ రాష్ట్ర ప్రజలు నాలుగేండ్లు భరించాలి తప్ప మరో మార్గం లేదు. ఎన్నో హామీలు, వాగ్దానాలు ఇచ్చి మరిచారు. అరచేతిలో వైకుంఠం చూపించి, నానా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. వాటిని చేయలేక ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని స్లోగన్‌తో యాడ్స్ చేశారు. ఈ మార్పు మార్పు అనే దానికి పల్ల దుర్గయ్య అనే కవి మంచి పద్యం చెప్పారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ పద్యం సరిగ్గా సరిపోతుందని తెలుపుతూ కేటీఆర్ ఆ పద్యాన్ని సభలో చదివి వినిపించారు.

# కేరళను ముందే హెచ్చరించాం..
## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా




న్యూఢిలీజులై 31, ప్రజావినికిడి:
భారీ వర్షాల నేపథ్యంలో కొండచరియలు విరిగిపడే అవకాశాలు ఉన్నాయని తాము కేరళను ముందే హెచ్చరించామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ ముప్పు గురించి కేంద్రం జులై 23నే అప్రమత్తం చేసిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం పౌరులను సకాలంలో సురక్షిత ప్రాంతాలకు తరలించలేదన్నారు.భారీ వర్షాలు కురవగానే 9 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేరళకు పంపించినట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన పార్లమెంట్‌లో ప్రకటన చేశారు. కొండచరియలు విరిగిన ఘటనలో మృతుల సంఖ్య 183కి చేరింది. వయనాడ్‌లో సహాయక చర్యల్లో ఆర్మీ పోర్టబుల్ బ్రిడ్జిలను వినియోగిస్తోంది.వీటిని రెండో ప్రపంచ యుద్ధ కాలంలో తొలిసారి ఉపయోగించారు. ఈ బ్రిడ్జిలను హెలికాప్టర్ల సహాయంతో తరలించేందుకు వీలుంటుంది. ఢిల్లీ నుంచి 110 అడుగుల బ్రిడ్జిని తీసుకువచ్చారు. మరో 170 అడుగుల వంతెనను తయారు చేయాలని ఆర్మీ భావిస్తోంది.

# యూపీఎస్సీ కొత్త చైర్ పర్సన్ గా ప్రీతి సుడాన్



న్యూఢిల్లీ, జులై 31, ప్రజావినికిడి:
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నూతన చైర్ పర్సన్ గా సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రీతి సుడాన్ నియమితులయ్యారు. యూపీఎస్సీ చైర్ పర్సన్ గా ఆమె రేపు (ఆగస్టు 1) బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు యూపీఎస్సీ చైర్మన్ గా వ్యవహరించిన మనోజ్ సోని ఇటీవల రాజీనామా చేశారు. ఆయన పదవీకాలం 2029 వరకు ఉన్నప్పటికీ వ్యక్తిగత కారణాలతో ఆయన పదవి నుంచి వైదొలిగారు. మనోజ్ సోని స్థానంలో యూపీఎస్సీ పగ్గాలు చేపడుతున్న ప్రీతి సుడాన్ ఈ పదవిలో 2025 ఏప్రిల్ 29 వరకు కొనసాగుతారు. ప్రస్తుతం ఆమె యూపీఎస్సీ సభ్యురాలిగా ఉన్నారు. ప్రీతి సుడాన్ 1983 బ్యాచ్ ఆంధ్రా క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి. గతంలో ఆమె జాతీయ స్థాయిలో వివిధ హెూదాల్లో సేవలు అందించారు.

# ద్రవ్య వినిమయ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం




హైదరాబాద్ జులై 31, ప్రజావినికిడి:
తెలంగాణ అసెంబ్లీ ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలిపింది. వాదాపవాదాలు, చర్చలు, ఉప చర్చల అనంతరం సభ బిల్లను ఆమోదించింది. తొలుత బిల్లను డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టగా, కెటిఆర్ దీనిపై చర్చ ప్రారంభించారు. తదనంతరం చర్చ పక్కదోవ పట్టి ఉపచర్చలకు దారితీసింది. ఓ దశలో సభలో గందరగోళం ఏర్పడింది. బిఆర్ఎస్ సభ్యులు వెల్‌లో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో సభ ఆర్డర్‌లో తేవడానికి స్పీకర్ చేసిన యత్నాలు ఫలించలేదు. ఈ క్రమంలో భట్టి బిల్లను ఆమోదించాల్సిందిగా కోరాగా సభ ఆమోదించిన తరవాత శాసనసభ గురువారం నాటికి వాయిదా పడింది. ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపిన అనంతరం గురువారం ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. బుధవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగా, ద్రవ్య వినిమయ బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చ ప్రారంభించారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను మరోసారి గుర్తు చేస్తూ, ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ఎత్తిచూపుతూ కేటీఆర్ ప్రసంగం కొనసాగింది. ఇక కేటీఆర్ ప్రసంగానికి అధికార పార్టీకి చెందిన సభ్యులు పలువురు ఘాటుగా సమాదానం ఇచ్చారు. ఇక సభలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి గతంలో ఆమె చేసిన వ్యాఖ్యలకు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. తనను ఎందుకు టా÷-గ్గ్ం÷ట్ చేస్తున్నారంటూ సబిత సీఎం రేవంత్‌ను నిలదీశారు. ఇక సీఎం మాటలకు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు కూడా వంతపాడారు. గందరగోళ పరిస్థితుల నడుమ సభను పది నిమిషాల పాటు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. మళ్లీ తిరిగి సభ మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ప్రారంభమైంది. సబితా ఇంద్రారెడ్డికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుపట్టారు. స్పీకర్ వినిపించుకోకుండా అధికార సభ్యుడు గడ్డం వివేక్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియంలోకి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. సబితకు మైక్ ఇచ్చేందుకు సుముఖంగా లేని ప్రభుత్వం.. చివరకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించుకుంది. అనంతరం సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# అసెంబ్లీలో రేవంత్, సబితా లడాయి





హైదరాబాద్ జులై 31, ప్రజావినికిడి:
వెనుక ఉన్న మహిళలను నమ్మవద్దంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యాలపై సభలో కలకలం రేగింది.. ఈ వ్యాఖ్యాలను వెనక్కి తీసుకుని, వెంటనే క్షమాపణ చెప్పాలని కోరుతూ బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం వద్ద బైఠాయించారు.. . సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వాలని బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యేలు సైతం నిరసనకు దిగారు.. పోడియం ఎదుట సబిత, సునీత, కోవాలక్ష్మి బైఠాయించారు.. అలాగే ఇతర బిఆర్ఎస్ సభ్యులు పోడియంను చుట్టుముట్టారు.. సీఎం రేవంత్ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, ఎమ్మెల్యే సబితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. ఇదే సమయంలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ మాట్లాడుతూ, సబిత మాట్లాడేందుకు మైక్ ఇవ్వాలని కోరారు.. అయితే స్పీకర్ నుంచి ఎటువంటి ప్రతిస్పందన లేకపోవడంతో ముగ్గురు మహిళా ఎమ్మెల్యేలు పోడియం వద్ద బైఠాయించారు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు%ొ% కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారం నశించాలి అని డిమాండ్ చేస్తున్నారు. సబితకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. దీంతో సభకు మార్షల్స్ ను పిలిపించారు స్పీకర్ ..అయినా బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గలేదు..ఇక సీఎం రేవంత్ రెడ్డి మాటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు లు వివరణ ఇస్తూ, సభా నాయకుడు సబిత పేరు పెట్టి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ఎవరి గురించి మాట్లాడలేదు, ఒక సూచన, సలహా ఇచ్చారు అంతే అని శ్రీధర్ బాబు అన్నారు. దీంతో ఆయన క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు..వెనకాల ఉండే అక్కలు.. ఇక్కడ ఉండి చెప్పి చెప్పి ఇక్కడ ముంచి అక్కడ తేలారు. ఆ అక్కల మాటలు వింటే జూబ్లీ బస్టాండ్లో కూర్చోవాల్సి వస్తది అని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో వ్యాఖ్యానించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. సీఎం ఏ పార్టీలో నుంచి వచ్చారు..? ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి మారారు.? వీటిన్నింటిపై తప్పకుండా చర్చ పెడుతాం. కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకి నా ఇంటి మీద వాలితే కాల్చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నారు. మరి ఎంత మంది ఉన్నారు.. ఎంత మందిని కాల్చేస్తారు. ఎందుకు చేర్చుకున్నారు..? ఇప్పుడేమో సీఎం ఎంజాయ్ చేస్తున్నారు అని నిప్పులు చెరిగారు.
గుండె మీద చేయి వేసుకుని చెప్పాలి సీఎం. ఆ రోజు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పుడు ఒక అక్కగా రేవంత్‌ను ఆశీర్వదించాను. బాబు నువ్వు గొప్పగా ఎదుగుతావు.. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతావు అని చెప్పి పార్టీలోకి ఆహ్వానించాను. ఇప్పుడు నా మీద ఎందుకు కక్ష తీర్చుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎందుకు నన్ను టార్గెట్ చేశారు. నీ వెనుకాల కూర్చున్న అక్కలను నమ్మకోవద్దు మోసం చేస్తరు అని సీఎం అన్నారు. ఏం మోసం చేసినం అధ్యక్షా..? ఏం ముంచినం అధ్యక్షా..? ఈయనను ముంచామా అధ్యక్షా..? ఈయనను బతిమాలిడి పార్టీలోకి రావాలని, భవిష్యత్‌లో ఈ పార్టీకి ఆశా కిరణం అవుతావు అని ఆహ్వానించాను. రేవంత్‌ను గుండె మీద చేయి వేసుకోమని చెప్పమను. ఏం మోసం చేశాను.. ఎన్నికల సమయంలో కూడా అదే మాట్లాడారు. ఎందుకు టార్గెట్ చేస్తున్నారు. ఎందుకు అవమానిస్తున్నావ్.. నాపై చేసిన వ్యాఖ్యలను రేవంత్ విత్ డ్రా చేసుకోవాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

# రుణమాఫీ పూర్తిగా ఎందుకు అమలు చేయడం లేదు?

**దగా చేయడంలో భారాస, కాంగ్రెస్ ఒక్కటే**

**రైతులకు అండగా భాజపా**

**'ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతు' పోస్టర్ విడుదల చేసిన కిషన్‌రెడ్డి**




'ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతు' పోస్టర్‌ను విడుదల చేస్తున్న కిషన్‌రెడ్డి.

హైదరాబాద్ జులై 31, ప్రజావినికిడి:
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలైనా పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీని ఎందుకు అమలు చేయలేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరించడంతోపాటు గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాల ద్వారా అన్నదాతల సమస్యలు తెలుసుకుని న్యాయం జరిగేలా భాజపా అండగా నిలుస్తుందన్నారు. బుధవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో 'ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతు' పేరుతో భాజపా కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను కిషన్‌రెడ్డి విడుదల చేశారు. ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ నంబరు 8886100097 అందుబాటులోకి తెచ్చారు. రుణమాఫీ కాని, ఇతర సమస్యలున్న రైతులు ఈ నంబరులో సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరికీ వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ జరగకపోవడంతో అనేక మంది బ్యాంకుల్లో డి(((ఫాల్టర్లుగా మారి దిక్కుతోచని స్థితిలో ఆందోళన చెందుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ అంశంలో వాయిదాల పేరుతో కాలయాపన చేస్తోందన్నారు. మోసపూరిత గ్యారంటీలతో అధికారంలోకి వచ్చాక రైతులను దగా చేయడంలో భారాస, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండింటి వైఖరి ఒక్కటేనని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. సోనియాగాంధీ సంతకంతో కూడిన ఉత్తరాలు ఇంటింటికీ పంపారు కానీ గ్యారంటీలను మాత్రం అమలు చేయలేదన్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి నిధుల్లో కోత పెట్టిందని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు. మద్యం, భూముల అమ్మకాలతో ఆదాయం పెంచుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది తప్ప ప్రజల ఆరోగ్యం, సంక్షేమం గురించి ఏమాత్రం ఆలోచించడం లేదన్నారు. హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిధులను నిర్ణీత సమయంలో రైతుల అకౌంట్లలో జమ చేస్తోందని వెల్లడించారు. వరికి మద్దతు ధర రూ.1,300 నుంచి రూ.2,300కు పెంచి ఏటా రూ.26 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తూ కేంద్రం అన్నదాతలకు అండగా నిలుస్తోందన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 1 ఆగష్టు 2024

# రవాణా కార్మికుల సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలి..

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు..




ప్రజావినికిడి, (ముషీరాబాద్) :
ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అసంఘటిత రంగంలోఉన్న రవాణా కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మేరకు తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలనీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక రవాణా రంగంలోఉన్న ఆటో, క్యాబ్,డిసిఎం,లారీ, బస్సు డ్రైవర్లు దుర్భరమైన జీవితాలు వెళ్లదీస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర సమితి హైదరాబాద్, ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో బుధవారం వేలాది మంది ఆటో డ్రైవర్లతో భారీ ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. జములయ్య అధ్యక్షత వహించగా కూనంనేని సాంబశివ రావు ముఖ్యఅతిథిగా, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ రావు,రాష్ట్ర కార్యదర్శులు సామల భాస్కర్,శోభన్, సాయిలు,హరి సింగ్ నాయక్,క్యాబ్స్ యూనియన్ అధ్యక్షులు బైరగోని రాజు గౌడ్,ప్రధాన కార్యదర్శి తిరుమలేష్ గౌడ్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ఇమ్రాన్,హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జంగయ్య తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ 2014 సంవత్సరం నుండి ఆటో మీటర్ చార్జీలు పెంచకుండా,ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని వి వ ు ర్శి ం చా ర ు . ె ప రి గి న పెట్రోల్,డీజిల్,గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో,క్యాబ్ మీటర్ చార్జీలు పెంచాలన్నారు,పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రయాణ సౌకర్యం కోసం కొత్త ఆటో పేర్మిట్లను జారీచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళల ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వల్ల ఆటో,క్యాబ్ డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ప్రతి ఆటో డ్రైవరుకు సంవత్సరానికి రూ.12 వేలు ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.రవాణారంగా కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలను రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తి పరిష్కారానికి కృషి చేస్తానని కూనంనేని సాంబశివ రావు భరోసానిచ్చారు. అనంతరం బి.వెంకటేశం మాట్లాడుతూ,ఆటో మీటర్ చార్జీలు వెంటనే పెంచి,అక్రమంగా రోడ్లపై తిరుగుతున్న ఓలా,రాపిడో,ఉబెర్ ద్విచక్ర వాహనాలను నిషేదించాలని అలాగే గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్తగా 20 ఆటో పేర్మిట్లను జారీచేయాలని,స్కూల్ ఆటో,వ్యాన్ లపై ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసుల దాడులను ఆపాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో యూనియన్ నేతలు ఏ.బిక్షపతి యాదవ్, కృష్ణ మూర్తి,టి. రాములు,ఎండి.ఒమర్ ఖాన్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జిల్లాకు బ్రాహ్మణ భవనం ఏర్పాటు చేయాలనడం హర్షణీయం..

## తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జులై31,
ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య అసెంబ్లీలో ప్రసంగిస్తూ యాదగిరిగుట్టలో 1000 గదులతో సత్రం నిర్మించాలని చెప్పడం హర్షనియమని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు అన్నారు. ప్రతి జిల్లాకు బ్రాహ్మణ భవనం ఏర్పాటు చేయాలని పేద బ్రాహ్మణులకు ఉచిత ఇల్లు ఇవ్వాలని అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని కోరిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు రమణారావు కృతజ్ఞతలు తెలిపారు. బ్రాహ్మణులకు ప్రాధాన్యతనిస్తూ అసెంబ్లీలో మాట్లాడడం సంతోషకరమన్నారు. త్వరలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి విదేశీ విద్య నిధులు కేటాయించాలని బ్రాహ్మణులను ఆదరించాలని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని హైగ్రీవ స్వామి ఆలయంలో మొక్కను నాటిన మాధవరావు దంపతులు...





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
బుధవారం రోజు మాధవరావు దంపతులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం హైగ్రీవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలలో తులసి మొక్కను నాటిన మాధవరావు దంపతులు.
ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ మన ప్రకృతిని మనమే కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు తమ ఆనందంలో అలాగే ముఖ్యమైన రోజులలో తప్పకుండా వాటి గుర్తుగా ఒక మొక్కని నాటి తమ వంతు బాధ్యతగా ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు.వీరితోపాటు వృక్ష జీవి డాక్టర్ మార్కండేయులు, రామ్ రెడ్డి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరస అత్యాచార ఘటనలపై మర్ల ఆంజనేయులు ఫైర్..

## జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
తెలంగాణ రాష్ట్రంలో వరస అత్యాచార ఘటనలపై జై స్వరాజ్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మర్ల ఆంజనేయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అసలు ఏం జరుగుతుందో అర్థ కావడం లేదంటూ ఫైర్ అయ్యారు. అసెంబ్లీలో మహిళల గురించి మాట్లాడి 48 గంటలు కాకముందే వరస అత్యాచార ఘటనలు వెలుగు చూడడం విచారకరమని మర్ల ఆంజనేయులు అన్నారు.ఈ ఘటనలు తనను తీవ్రంగా కలచివేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయంటూ ఆగ్రహించారు.ఇలాంటి ఘటనలు తీవ్ర ఆందోళనలకు గురి చేస్తున్నాయని ఆయన అన్నారు. వనస్థలిపురం పీఎస్ పరిధిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌పై సామూహిక అత్యాచారం దారుణమని జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మర్ల ఆంజనేయులు అన్నారు. పార్టీ పేరుతో మద్యం మత్తులో యువతి స్నేహితుడు, మరో వ్యక్తి కలిసి ఆమెపై అత్యాచారం చేయడాన్ని ఖండించారు.పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను త్వరగా పట్టుకోవాలని డిమాండ్ చేశారు.
ఓయూ పీఎస్ పరిధిలో ప్రయాణీకురాలిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్ డ్రైవర్ అఘాయిత్యం చేయడాన్ని దుయ్యబట్టారు.నిర్మల్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లాకు వెళ్తున్న బస్సులో మహిళ నోట్లో గుడ్డలు కుక్కి మరీ అత్యాచారం చేయడంపై ఆయన ఆగ్రహించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లా శాలిగౌరారంలో దివ్యాంగురాలిపై అత్యాచార ఘటనను కూడా జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మర్ల ఆంజనేయులు ఖండించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరవైందంటూ అసహనం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం కళ్లు తెరిచి అత్యాచార ఘటన జరగకుండా చూడాలని జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మార్ల ఆంజనేయులు డిమాండ్ చేసారు.
మరోవైపు హైదరాబాద్‌లో ప్రేమ పేరుతో స్వామి అనే వ్యక్తి యువతిని అత్యాచారం చేసి ముఖం చాటేయడంపై ఆగ్రహించారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన యువతిని ఫేస్‌బుక్‌లో పరిచయం చేసుకుని హైదరాబాద్ రప్పించాడు.పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం చేశాడు.తర్వాత ఆమెను మోసం చేసి ఆస్ట్రేలియా వెళ్తుండగా పోలీసులు నిందితుడిని శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలో వరస అత్యాచార ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

# ఉయ్యాల వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి లోని చంద్రారెడ్డి గార్డెన్స్ లో బుధవారం బహదూర్ పల్లి కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ మనుమరాలు ఉయ్యాల వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ.. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# బోనాల వేడుకల్లో హాజరైన ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి..

**హాజిపల్లి, మొగిలిగిద్ద, పిట్టలగూడలో ఘనంగా బోనాలు..**
**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బిఆర్ఎస్ పెద్దపీట..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తమ అధినేత కెసిఆర్ పెద్దపీట వేశారని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం ఫరూక్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద హాజీపల్లి, నందిగామ మండలం పిట్టలగూడ గ్రామాల్లో బోనాల వేడుకలకు అభిమానుల ఆహ్వానంపై వెళ్లారు. ఈ సందర్భంగా హాజీపల్లి మాజీ సర్పంచ్ మౌనిక మష్చందర్ ఆధ్వర్యంలో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొని వారిని అభినందించారు. అదేవిధంగా మొగలిగిద్ద గ్రామంలో మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ మాజీ వార్డు సభ్యులు అదేవిధంగా బీఆర్ఎస్ గ్రామ యువ నాయకుడు గుట్ట రాజు మధు సుధీర్ తదితరుల ఆధ్వర్యంలో బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే పిట్టలగూడ గ్రామంలో కూడా కార్యకర్తల ఆహ్వానం మేరకు గ్రామంలో ఘనంగా జరిగిన బోనాలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సంస్కృతి సాంప్రదాయాలకు ఎంతో ఆసక్తి పెరిగిందని,ఆ దిశగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కొత్త ఒరవడిని సృష్టించారని చెప్పారు. సంస్కృతి సంప్రదాయాల వల్ల గ్రామంలో ఐక్యత పెరుగుతుందని చెప్పారు.పూర్వీకులు ఏం చేసినా భవిష్యత్తు తరాలను ఐకమత్యంగా ముందుకు నడిపే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు.

# తెలంగాణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం నాగోల్ నూతన కార్యవర్గం.. అధ్యక్షులుగా డబ్బు వినోద్ కుమార్ ఎన్నిక..





ప్రజావినికిడి,(నాగోల్): తెలంగాణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం నాగోల్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.నాగోల్ డివిజన్ జైపూరి కాలనీలోని పోచమ్మ దేవాలయంలో బుధవారం నాగోల్ మాజీ సర్పంచ్,శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం డైరెక్టర్ గోల్కొండ మైసయ్య ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.అధ్యక్షునిగా డప్పువినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కత్తుల అనిల్ కుమార్, కోశాధికారిగా డబ్బు సాయికిరణ్ (డిజె.సాయి), ఉపాధ్యక్షులుగా సగ్గు వేణుగోపాల్,డప్పు సాయిరాం,గట్టు శివకుమార్, పిల్లాయిపల్లి నరసింహ, ఎడ్ల పరమేష్,సగ్గు రాజేష్,ఉప కోశాధికారులుగా ఎడ్ల మధుసూదన్ చిత్రం సాయి జాయింట్ సెక్రటరీలుగా వంగ శ్రీకాంత్,నరుకుడు జనార్ధన్,గట్టు హరినాథ్,పంగ రేవంత్,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా చిత్రం విజయ్ కుమార్,డప్పు కమలాకర్,జిల్లా మహేష్ లతో గోల్కొండ మైసయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అనంతుల రాజారెడ్డి, డప్పు వెంకటేష్,డబ్బు రాజు,నాగోల్ సుధాకర్ చారి,చెరుకు ప్రశాంత్ కుమార్ గౌడ్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ డివిజన్ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

**:నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..**





ప్రజావినికిడి,(నాగోల్):
బుధవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ నుండి ఆనంద్ నగర్ చౌరస్తా వరకు బిటి,సీసీ రోడ్డు పనులను తొందరగా ప్రారంభించాలి అని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులకు తెలియజేశారు. మున్ముందు భారీ వర్షాలు ఉన్నాయి కావున ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగక ముందే తొందరగా పూర్తి చేయాలి అని ఆదేశించారు.అలాగే డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు,డివిజన్ శివారులో కాలనీలలో ఒకటొకటిగా ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరడం జరిగింది. వీరితో పాటుగా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎ ఈ రాకేష్,వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వినోద్ రెడ్డి,రాధిక తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మికులను తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి)ఆధ్వర్యంలో లాస్ట్ బస్ స్టాప్ వద్ద ఉన్న కార్మిక అడ్డా వద్ద కలసి గతంలో యూనియన్ ఆధ్వర్యంలో పలుమార్లు కార్మిక శాఖ అంజయ్య భవన్ యందు కలసి భవన నిర్మాణ కార్మికులకు శాశ్వత అడ్డా ప్రభుత్వం నిర్మించాలని,మౌలిక సదుపాయాలు అయినటువంటి మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని,కార్మికులకు ఐదు రూపాయల భోజనం సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ లో ట్రాఫిక్ సమస్యలు అలాగే ప్రమాదవశాత్తు మరణించిన సంఘటనలు,వ్యాపార మడిగల యాజమానులతో గొడవలు అయిన సంఘటనలు కూడా ఉన్నవి కావున రాంకీ డంపింగ్ యార్డ్ పక్కనున్న ప్రభుత్వ స్థలంలో భవన నిర్మాణ కార్మికుల శాశ్వత అడ్డా చేసుకొని అక్కడి నుండి పనులు చేసుకోవాల్సిందిగా కార్మికులందరికీ కోరడమైనది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కే ఏసురత్నం,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాసులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు వి హరినాధరావు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,నాగప్ప, జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు రాములు, సామ్యూల్, ముసలయ్య, యాదగిరి,రత్నం, ఆశప్ప,భవన నిర్మాణ సభ్యులు శ్రీను శంకర్ గిరి కళ్యాణ్ పాల్గొనడం జరిగింది.

## నిజాంపేట్ లో ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): నిజాంపేట్ లో కూన భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఉరేగింపు ఉత్సవంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అథితిగా పాల్గొని,అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు.ప్రతి ఏటా జరిగే బోనాల పండుగ హైదరాబాద్ నగర సంస్కృతి కి చిహ్నంగా మారిందని అన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా బోనాల పండుగ నగరమంతా వైభవంగా జరిగిందని, నిజాంపేట్ లో ఫలహారం బండి ఊరేగింపు లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపైన ఉండాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి,కూన శరత్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పద్మశాలి అధ్యక్షునిగా నామినేషన్ దాఖలు చేసిన బూర మల్లేశం..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్): పద్మశాలి సంఘం రాష్ట్ర ఎన్నికలు,18-8-2024న జరిగే ఎన్నికల సందర్భంగా,లక్ష్మీ పద్మశాలి టెక్స్ టైల్స్, ఎల్బీనగర్ లో బూర మల్లేశం,నామినేషన్, వేశాడు.పద్మశాలి సంఘంలోని ప్రజలందరూ,నాకు మద్దతు ఇచ్చి, గెలిపిస్తారని నేను కోరుకుంటున్నాను. బుధవారంరోజు నా నామినేషన్ కు వచ్చిన నా శ్రేయోభిలాషులను చూసి,విజయం సాధించినంతగా సంతోషం నాకు అనిపించిందిఅని.మీ అందరికీ పేరుపేరునా హృదయపూర్వక నమస్సుమాంజలు ఇదే స్ఫూర్తితో ఓట్లు పడేంత వరకు నా వెంటే ఉంటూ నా గెలుపుకై తోడ్పడుతారని నేను కోరుకుంటున్నాను. పద్మశాలి సంఘం జరిగే అభివృద్ధి కొరకు రాష్ట్రవ్యాప్తంగా, జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 1000 మంది పద్మశాలి సంఘం వారు పాల్గొనడం జరిగినది. డాక్టర్ సతీష్,పున్న రాములు,చిలగాని సుదర్శన్,గోపాల్ గోరంటటాల్,గోపి, సురేష్,భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మారుతి నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట): బుధవారం రోజు కొత్తపేట డివిజన్ మారుతి నగర్ లో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కాలనీలో వచ్చే ఆదివారం బోనాల పండుగ ఉత్సవాలు వున్నాయని గతంలో డ్రైనేజ్ లైన్ వేసి ప్యాచ్ వర్క్ చేయకుండా వదిలేసారని వర్షాకాలంలో రోడ్లన్నీ గుంతలుగా ఏర్పడి బురదగా మారి ఇబ్బందికరంగా ఉందని కార్పొరేటర్ గారికి కాలనీవాసులు తెలియజేశారు.కార్పొరేటర్ వెంటనే స్పందించి సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడటం జరిగింది. కాలనీవాసులకు బోనాల పండుగ ఉత్సవాలు ఉండడంతో రోడ్లన్నీ గుంతలు ఏర్పడి బురదగా మారి ఇబ్బందికరంగా ఉందని వెంటనే రోడ్డు మరమ్మత్తులు ప్యాచ్ వర్క్ చేయాలని కాలనీ వాళ్లకు బోనాల పండుగ ఉత్సవాలు ఉండడంతో ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు.వారు వెంటనే మరమ్మత్తు పనులు చేయిస్తామని అన్నారు.రోడ్డు పక్కనే ఉన్నటువంటి మట్టి కుప్పలు బురదనంతా లేకుండా శుభ్రం చేసేలా చూడాలని సానిటైజేషన్ అధికారులను అక్కడే ఉన్నటువంటి ఏఈ మాతృనాయక్ కు తెలియజేశారు. ఈ పర్యటనలో స్థానికులు భూపాల్ యాదవ్,క్రిష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వద్దు... గ్రామపంచాయతీ ముద్దు...

**రషీద్ గూడ గ్రామాన్ని మున్సిపల్ లో విలీనం వద్దనిరాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతిపత్రం... పి.ఎ.సి.ఎస్.చైర్మన్ దావణాకర్ గౌడ్.. రషీద్ గూడా మాజీ సర్పంచ్ రాణి రవి..**

ప్రజావినికిడి, (శంషాబాద్):జూలై 31 రషీద్ గూడ గ్రామాన్ని మున్సిపల్ లో విలీనం చేయకూడదని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు పిఎసిఎస్ చైర్మన్ దావణాకర్ గౌడ్,రషీద్ గూడ మాజీ సర్పంచ్ మంచాల రాణి రవి,మాజీ సర్పంచ్ మల్లా రెడ్డి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,2018 లో హమీదుల్లనగర్ గ్రామ పంచాయితీ నుండి వేరుపడి నూతనంగా రషీద్ గూడ గ్రామ పంచాయితీ ఏర్పాటు చేయడం జరిగిందని మండల పరిధిలోని రషీద్ గూడ, హమీదుల్లా నగర్,చిన్న గోల్కొండ,బహదూర్ గూడా గ్రామాలను హైదరాబాద్ మహానగర పాలక సంస్థ విలీనం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని



నాలుగు గ్రామ పంచాయితీల పరిధిలో 5 వేల ఓట్ల కంటే తక్కువ ఉన్నారు.సగం పైగా భూములు వివాదంలో ఉన్నవి, రైతులు స్థానికి ప్రజలు ఆదాయం పెద్దగా ఏమి లేదు. రోజు కూలినాలి, వ్యవసాయం చేసుకొని బతుకే సన్న కారు జీవితాలను గ్రేటర్లో విలీనం చేస్తే ఇబ్బందులు వస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఒకవేళ గ్రేటర్లో గ్రామాలను కలిపితే గ్రామ ప్రజలు ఆదాయం పెరగకుండానే అదనపు బారాలు మోయాల్సి వస్తూ పరిపాలన భారం పెరుగుతుంది.ప్రజలకు స్థానిక సమస్యలు పరిష్కరించు కోవడానికి గ్రామ పంచాయితీ ఉండడం చాలా ఉత్తమమని 111 జీవో పరిధిలో ఉన్న ప్రతిపాదిత గ్రామాలను గ్రేటర్లో విలీనం చేయకుండా చూడగలరని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్. చైర్మన్ దావణాకర్ గౌడ్, మంచాల రవి మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్,ఉప సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి,కుమ్మరి నర్సింహా,దనపాల్ రెడ్డి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినం.(సివిల్ రైట్ డే)..

**దళితుల,బడుగు బలహీన వర్గాల వారికి నిధులు అందేలా ప్రభుత్వ అధికారులు చూడాలి.. : గట్టు అశోక్..**

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): తెలంగాణ ప్రభుత్వం పౌర హక్కుల దినం.. (సివిల్ రైట్స్ డే) భాగంగా బుధవారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల132 డివిజన్ అంగడిపేట్ పరిధి పేట్ బషీరాబాద్ లో మండల రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ తాసిల్దార్ అశ్విన్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేణుకా దేవి, రజినీకాంత్ అలాగే పౌరసరఫరాల శాఖ ఇన్స్పెక్టర్ మ్యాతెష్, ఎలక్ట్రికల్ ఏఈ.జ్ఞానేశ్వర్, వాటర్ వర్క్సఎఈ.శివప్రసాద్, ఇన్స్పెక్టర్ పోలీస్ లావణ్య, జిహెచ్ఎంసి.కృష్ణ , సభాధ్యక్షులు గట్టు అశోక్ పాల్గొని మాట్లాడుతూ పౌర హక్కుల దినం ప్రతిపౌరులందరూ వినియోగించుకోవాలని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్స్అందరూ పొందే విధంగా







అనుభవించే విధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పరిష్కరించాలి దళితుల బడుగు బలహీన వర్గాల వారు నిధులను పొందే విధంగా ప్రభుత్వా అధికారులు చూడాలి.అర్హులైన పేదలందరికీ గృహాలు ఇవ్వాలి..పింఛన్లు ఇవ్వాలి..తెల్లరేషన్ కార్డు ఇవ్వాలి.ఉచిత విద్యుత్తు తో పాటు సబ్ ప్లాన్ నిధులు దళితులకు అందే విధంగా ప్రభుత్వాలు చూడాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా దళితసీనియర్ నాయకులు బేకు ఆనంద్ బాబు అవిజె జేమ్స్,డివిఎంసీ మెంబర్ కిషన్ రావ్ అనిల్,కవిత,ఇంద్ర,స్వరూప కార్యక్రమానికి హాజరయ్యారు.స్థానిక నాయకులు ఆనంద్ బాబు మాట్లాడుతూ కాలనీలో కమిటీ హాల్ నిర్మాణం.రోడ్డు నిర్మాణం, డ్రైనేజ్ సమస్య,వాటర్ సమస్య ,వృద్ధుల పింఛన్లను పరిష్కరించాలని కోరుతూ మెమోరడం అధికారులకు అందజేశారు.దళిత నాయకులందరూ బస్తివాసులు స్థానిక ప్రజలు హాజరై వినతి పత్రాలు డిప్యూటీ ఎమ్మార్వో కి అందజేశారు.వారు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది.

## దళితులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు కల్పించాలి..

**అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పించాలి.. : డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమారుపాక అనిల్ కుమార్..**

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గంపరిధి జగద్గిరిగుట్ట అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చి రైతులకు వాటిపై శాశ్వత హక్కులను వెంటనే కల్పించాలని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సమావేశం నల్లమల్ల గిరిప్రసాదు భవన్ లో కె.దుర్గయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరై మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ,అసైన్డ్ భూములు కాంగ్రెస్ ప్రభుత్వాల్లో ఇచ్చినవేనని అన్నారు. 1977లో ప్రభుత్వం రూపొందించిన చట్టం ప్రకారం అసైన్డ్ భూములను విక్రయించడం,కొనుగోలుచేయడం,బ్యాంకులలోతనఖా పెట్టుకోవడానికి,బహుమతిగాఇవ్వడానికి అవకాశం లేకపోవడంవలన పేదలు,అసైన్డ్ రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.ఈ అసైన్డ్



భూములపై దశాబ్దకాలంగా గా డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తున్నామని చెప్పారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో సహా మిగతా పార్టీలు సైతం అసైన్డ్ భూములకు పూర్తిహక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చాయని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మేరకు బీసీ,ఎస్సీ,ఎస్టీ,పేద ఆసైన్డ్ రైతులకు మేలు జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆయన కోరారు.గత ప్రభుత్వం లో దళితుల నుండి అభివృద్ధి పేరుతో లాగేసుకున్న భూమికి భూమి తిరిగి దళితులకి ప్రభుత్వ భూములను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 2024.-25సంవత్సరానికి గాను ప్రవేశ పెట్టిన 2.91,159 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టారు దళితులు 18శాతం ఉన్నారని 18శాతంనిధులు ఎస్సి ఎస్టీఫ్ ప్రకారం కేటాయింపు చేయాల్సి ఉండగా 28274 కోట్లు కేటాయించారని మొత్తం బడ్జెట్లో కేవలం 14.86 శాతం నిధులు మాత్రమే కేటాయించారని ఆ కేటాయింపులు ఖర్చుకు నోచుకోవట్లేదని అన్నారు.ఈ సమావేశంలో కె.యేసు రత్న, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్,జిల్లా కార్యదర్శి కే సహదేవ్, రాష్ట్ర సమితి సభ్యులు డి.రాములు, డి హెచ్ పి ఎస్ మేడ్చల్ జిల్లా ఇన్చార్జి వి.హరినాథ్ రావు, మేడ్చల్ జిల్లా ప్రజానాట్య మండలి అధ్యక్షులు ప్రవీణ్ దప్పురామస్వామి తొండ వెంకట్ ప్రజానాట్యమండలి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు డి.బాబు,ఎల్లయ్య, రామస్వామి, మిరియాల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ లైన్ మరమత్తు పనులను పరిశీలించిన కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్..

ప్రజావినికిడి,(కొత్తపేట):బుధవారం రోజు ఎస్ఆర్ఎల్ కాలనీ బృందావన్ కాలనీ లో జలమండలి అధికారులు డ్రైనేజీ లైన్ కోసం తవ్విన గుంతలను రోడ్డు పనులను పూడ్చడం జరిగింది.జిహెచ్ఎంసి అధికారులు రోడ్డు మరమ్మతు పనులు చేపడుతుండగా పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ సిసి రోడ్డు మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని రోడ్ల పైన ఎక్కడ నీళ్లు నిలువ ఉండకుండా ఉండేలా చూసుకోవాలనీ ఏఈ మాతృ నాయక్ కు తెలియజేశారు, కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వారితో వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు భరత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఉద్యోగమే జీవితం కాదు...

## జీవితంలో ఉద్యోగం ఒక భాగం మాత్రమే...

### మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ అడిషనల్ సెక్రెటరీ ఉప్పు వెంకటేశ్వర్లు...

**ఎలాంటి రిమార్క్ లేకుండా పదవీ విరమణ పొందడం గర్వంగా ఉంది..**
**ఘనంగా పదవి విరమణ...**
**ఆత్మీయ వీడుకోలు...**





ప్రజావినికిడి,(హైదరాబాద్):
జూలై 31,సెక్రటేరియట్ లో ఏఎస్ ఓగా ఉద్యోగంలో చేరి ఐదు ప్రమోషన్లు పొంది,ఉన్నత స్థాయి అధికారి హోదాలో ఎలాంటి రిమార్కులు లేకుండా 34 సంవత్సరాలు ప్రభుత్వ సర్వీసులో ఉండి,ఆత్మ సంతృప్తితో పదవీ విరమణ పొందడం తన పూర్వజన్మ సుకృతం అని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ అడిషనల్ సెక్రటరీ ఉప్పు వెంకటేశ్వర్లు అన్నారు.ఉద్యోగం జీవితంలో ఒక భాగమేనని ఉద్యోగమే జీవితం కాదని ఎంత నియమ నిబంధనలతో మనం విధులు నిర్వహించిన అనుకోకుండా మనకు తెలియకుండానే దురదృష్ట వెన్నడుతుందని అన్నారు. అయినప్పటికీ తన 34 సంవత్సరాల సర్వీసు సాఫీగా సాగిందని ఆయన తెలిపారు.ఎం ఏ అండ్ యు డి లో అడిషనల్ సెక్రటరీగా బుధవారం పదవి విరమణ పొందిన సందర్భంగా ఆ శాఖ సిబ్బంది, ఉన్నతాధికారుల సమక్షంలో పదవి విరమణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఏఎస్ఓగా,ఎస్ఓగా, ఎంపీడీవో గా,సీటీవో గా,ఏఎస్ గా,డీఎస్ గా, జాయింట్ సెక్రటరీగా అడిషనల్ సెక్రటరీగా తాను పనిచేసిన సర్వీస్ కాలంలో ఎనర్జీ, రెవెన్యూ,జిఏడి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదితర శాఖలలో పనిచేసి ఉన్నతాధికారులతో సత్సంబంధాలు నెలకొల్పి ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని సంతృప్తి వ్యక్తం చేశారు.తన సర్వీసులో దేశానికి సేవ చేసి,ఉమ్మడి రాష్ట్రంలో స్వాతంత్ర సమరయోధులకు సేవ చేసే అవకాశం లభించిందని, అదేవిధంగా వేలాదిమందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించే అవకాశం లభించినందుకు తాను చాలా గర్వంగా ఫీల్ అవుతున్నానని అన్నారు.ఉద్యోగం పొందిన తొలి రోజుల్లోనే ముఖ్యమంత్రి పేసి లో ఉన్న ఐఏఎస్ అధికారులతో సత్సంబంధాలు ఏర్పడి భవిష్యత్తులో మంచి అధికారిగా అనుభవానికి పునాది ఏర్పడిందని ఉప్పు వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంఏ అండ్ యుడి అడిషనల్ సెక్రటరీ వి.సైదా మాట్లాడుతూ, ఉప్పు వెంకటేశ్వర్లు ప్రభుత్వ శాఖలో చేరిన తొలి రోజుల్లోనే తనకు మంచి పరిచయం ఏర్పడిందని,స్వాతంత్ర సమరయోధులకు ఆయన చేసిన సేవలు ఇప్పటికీ తనకు గుర్తు ఉన్నాయని అభినందించారు. ఆయన సర్వీసులో 30 ఏళ్ల పాటు సెక్రటేరియట్ లోనే సర్వీసులో ఉండి ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ రాష్ట్రంలోనూ ఎంతోమందికి సేవచేశారని వి.సైదా అభినందించారు. వి.వెంకటేశ్వర్లు పదవీ విరమణ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అడిషనల్ సెక్రటరీ మల్లారెడ్డి,విశ్రాంత డిప్యూటీ సెక్రటరీ లక్ష్మీనారాయణ,ఫుడ్ కమిషన్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ ఓ రెండ్ల రాజేష్,శాస్త్రి, ఉప్పు సత్యనారాయణ తదితరులు వి.వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపగా,అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అంతా బొకేలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు.తన పదవి విరమణ సందర్భంగా ఆత్మీయ సత్కారం చేసిన సిబ్బందికి ఉప్పు వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు.



# ఎల్బీనగర్ ముఖ్య కూడలిలో ఫుట్‌పాత్ ను తొలగింపు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఎల్బీనగర్ ముఖ్య కూడలిలో రోడ్డు వద్ద ఫుట్‌పాత్ మరియు సర్వీస్ రోడ్ల ఆక్రమణల తొలగింపు,ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసులుఫుట్‌పాత్ ల పక్కన షాపులు పెట్టుకొని ప్రజలకు రాకపోకల సౌకర్యం ఇబ్బందికరంగా ఉందనిఅందువలన ఫుట్ పాత్ లను తొలగించడం జరిగిందని అందులో రద్దీగా ఉండే ప్రదేశం కావున వీటిపై దృష్టి సారించి ఈ చర్య తీసుకోవడం జరిగిందని ట్రాఫిక్ పోలీసు వారు లైన్ క్లియర్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజ్ ట్రాఫిక్ పోలీస్ వారు జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 11న బోనాలు మరమ్మతులు చేపట్టండి

### డిఎంసికి 18 బస్సుల్లో సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్ రావు...



ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్): జులై 31,జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఆగస్టు11తేదీన బోనాల ఉత్సవాలు జరగనున్నాయని ఫిలింనగర్ పద్దెనిమిది బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగరావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ప్రశాంతికి వివరించింది. జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని బోనాల ఉత్సవాలు జరుగుతున్న దేవాలయాలల సమీపంలోని బాల్రెడ్డి నగర్ ఫిల్మ్ నగర్, బసవతారక నగర్, అంబేద్కర్ నగర్ రోడ్ నెంబర్ 46 బస్తీలలో వీధి దీపాలు, పారిశుద్ధ్య పనులు, శానిటేషన్ పనులను చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ సంబంధిత అధికారులకు తక్షణమే పనులు ప్రారంభించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మామిడి నర్సింగ్ రావుతో పాటు దయ్యాల దాసు,రోబో శ్రీను,నాని,రాము, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# వరస అత్యాచార ఘటనలపై సబితా ఇంద్రారెడ్డి ఫైర్..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
తెలంగాణ రాష్ట్రంలో వరస అత్యాచార ఘటనలపై మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అసలు ఏం జరుగుతుందో అర్థ కావడం లేదంటూ ఫైర్ అయ్యారు.అసెంబ్లీలో మహిళల గురించి మాట్లాడి 48గంటలు కాకముందే వరస అత్యాచార ఘటనలు వెలుగు చూడడం విచారకరమని సబితా అన్నారు.ఈ ఘటనలు తనను తీవ్రంగా కలచివేసినట్లు ఆమె చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయంటూ ఆగ్రహించారు.ఇలాంటి ఘటనలు తీవ్ర ఆందోళనలకు గురి చేస్తున్నాయని ఆమె చెప్పారు.
వనస్థలిపురం పీఎస్ పరిధిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌పై సామూహిక అత్యాచారం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పార్టీ పేరుతో మద్యం మత్తులో యువతి స్నేహితుడు,మరో వ్యక్తి కలిసి ఆమెపై అత్యాచారం చేయడాన్ని మాజీ మంత్రి ఖండించారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను త్వరగా పట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఓయూ పీఎస్ పరిధిలో ప్రయాణీకురాలిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్ డ్రైవర్ అఘాయిత్యం చేయడాన్ని సబితా దుయ్యబట్టారు.నిర్మల్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లాకు వెళ్తున్న బస్సులో మహిళ నోట్లో గుడ్డలు కుక్కి మరీ అత్యాచారం చేయడంపై ఆమె ఆగ్రహించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లా శాలిగౌరారంలో దివ్యాంగురాలిపై అత్యాచార ఘటనను కూడా మాజీ మంత్రి ఖండించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరవైందంటూ అసహనం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం కళ్లు తెరిచి అత్యాచార ఘటన జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.
మరోవైపు హైదరాబాద్‌లో ప్రేమ పేరుతో స్వామి అనే వ్యక్తి యువతిని అత్యాచారం చేసి ముఖం చాటేయడంపై మాజీ మంత్రి ఆగ్రహించారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన యువతిని ఫేస్‌బుక్‌లో పరిచయం చేసుకుని హైదరాబాద్ రప్పించాడు.పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం చేశాడు.తర్వాత ఆమెను మోసం చేసి ఆస్ట్రేలియా వెళుతుండగా పోలీసులు నిందితుడిని శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై మాజీ మంత్రి మండిపడ్డారు. రాష్ట్రంలో వరస అత్యాచార ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

# శాసనమండలిలో చింతకుంటపల్లి ప్రస్తావన..

### శాసనమండలిలో ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి




ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామానికి భూములకు సంబంధించి రెవెన్యూ నక్ష లేకపోవడంతో భూ లావాదేవీలు జరపాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గత కొన్ని ఏళ్లుగా నక్ష కోసం ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరగడం జరుగుతుందని ఇప్పటివరకు కూడా ఆ దిశగా ఎవరు ప్రయత్నం చేయకపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారంటూ గ్రామస్తులు మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించడంతో ఆయన ఈరోజు శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశాన్ని సభలో ప్రస్తావించారు. ఏదన్నా ఆపద సమయాన భూమి అమ్ముకోవాలన్న నక్ష ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామంలో మొత్తం 700 ఎకరాల పైచిలుకు భూములు ఉన్నాయని దీనికి సంబంధించిన నక్ష లేకపోవడంతో రెవెన్యూ రికార్డు పరంగా ఉన్న భూములను చూసుకోవాలంటే సాధ్య పడటం లేదని సభలో వివరించారు. సంబంధిత శాఖ మంత్రి ఈ అంశంలో స్పందించి గ్రామస్తులకు సమస్య పరిష్కారం చేయాలని మండలి ద్వారా కోరారు. శాసనమండలిలో తమ గ్రామ సమస్య వివరించినందుకు టిఆర్ఎస్ యువ నాయకులు రమేష్ యాదవ్ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి పత్రికా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు.

# జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్‌లపై 18 శాతం జిఎస్టీయా?

### వెంటనే దృష్టి సారించాలంటూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ





న్యూ దిల్లీ, జులై 31, ప్రజావినికిడి: పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లిస్తున్న జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను జీఎస్టీని ఉపసంహరించుకోవాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. జీఎస్టీ వాతలపై ఇంతకాలం విపక్షాలు ప్రస్తావిస్తూ రాగా..తొలిసారిగా అధికార పక్షంలోనూ చర్చ మొదలయ్యింది. ఈ విషయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తొలిసారి పెదవి విప్పారు. ఇవేమి వాతలంటూ ఆర్థికమంత్రి దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ మేరకు ఆయన ఆర్థిక మంత్రికి లేఖ రాశారు. లైఫ్, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జిఎస్టిని తగ్గించాలని ఆ లేఖలో కోరారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై పన్ను విధించడం అంటే.. ఒక వ్యక్తి కష్టం, అనారోగ్యం పై పన్ను విధించినట్లేనని తెలిపారు. అదే విధంగా వైద్య బీమా ప్రీమియం రంగంపై 18 శాతం జిఎస్టి తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందన్నారు.
సామాజిక భద్రతకు కొలమానంగా ఈ పాలసీలను కొనుగోలు చేసేలా ప్రజలను ప్రోత్సహించడంలో వీరీరు చేసే తగ్గింపు సహాయపడుతుందని నాన్%-%లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంఘం తెలిపింది. పెరిగిన పన్నుల రీత్యా గత 5 సంవత్సరాలలో ఆరోగ్య బీమా ప్రీమియం దాదాపు రెండిరతలు పెరిగిందని.. దీంతో పాలసీలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. కొంతమంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకున్నా మళ్లీ రెన్యువల్ చేసుకోవడం లేదని.. రెన్యువల్ చేసుకున్న వారు 65 నుంచి 75 శాతం వరకే ఉంటుందని పేర్కొంది. బీమా ప్రీమియంలను తరచుగా పెంచడం, ఎక్కువ జీఎస్టీ రేటు కారణంగా చాలా మంది పాలసీదారులు ప్రీమియం చెల్లించలేకపోతున్నారని సంఘం పేర్కొంది.




# గేమ్ ఛేంజర్ నుంచి కియారా పోస్టర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు , శిరీష్ ఈ మూవీని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ట్రిపుల్ ఆర్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత రామ్ చరణ్ నటిస్తోన్న సినిమా అవడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన జరగండి అనే పాటను మంచి హైప్‌ను తీసుకువచ్చాయి. తాజాగా బుధవారం చిత్ర హీరోయిన్ కియారా అద్వాని పుట్టిన రోజును పురస్కరించుకుని 'గేమ్ చేంజర్' సినిమా నుంచి కియారా అద్వాని లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తూ మా జాబిలమ్మకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ పోస్టర్ విడుదల చేశారు. ఇదిలాఉండగా ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగా డిసెంబర్‌లో ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రముఖ తమిళ దర్శకుడు జిగర్తాండ పేమ్ కార్తీక్ సుబ్బరాజ్ ఈ సినిమాకు కథ అందించడం విశేషం. తమన్ సంగీతం అందిస్తున్నాడు.

# విడుదలకు సిద్దంగా రెండు భారీ సినిమాలు

## 15న రానున్న డబుల్ ఇస్మార్, మిస్టర్ బచ్చన్







రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రానున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్', అలాగే హీరో రవితేజ-డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఈ రెండు మూవీలు ఆగస్టు 15న విడుదల కానున్నాయి. తాజాగా వీటికి సంబంధించిన అప్‌డేట్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తోన్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'లో మాస్ పాత్రలో కనిపించనున్న రామ్ పోతినేని.. క్లాసీ లుక్‌లో తన పాత్రకు డబ్బింగ్‌ను పూర్తి చేశారు. దీనికి సంబంధించిన వీడియోను పంచుకున్నారు. 'మాస్ మ్యాడ్‌నెస్‌కు సిద్ధమా' అనే క్యాప్షన్ పెట్టారు. మరోవైపు 'మిస్టర్ బచ్చన్' పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేసినట్లు కథానాయిక భాగ్యశ్రీ బోర్సే వెల్లడించారు. ఆమెకు ఇది టాలీవుడ్‌లో తొలి సినిమా అయినప్పటికీ స్వయంగా తెలుగు నేర్చుకొని తానే డబ్బింగ్ చెప్పారని చిత్రబృందం తెలిపింది. దీంతో సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి.'డబుల్ ఇస్మార్ట్' విషయాకిస్తే.. పూరి-రామ్‌ల హిట్ కాంబోలో తెరకెక్కిన 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. ఆ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే 'మిస్టర్ బచ్చన్' టీజర్, పాటలు ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించాయి. 'ప్రేక్షకుల్ని పాత జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తుందీ చిత్రం' అని విడుదల చేసిన వీడియోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. యూట్యూబ్‌లోనూ భారీ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో కొనసాగుతున్నాయి.

# టాలీవుడ్ కి ఏం కావాలో తెలుసుకుని వచ్చినట్టుంది

టాలీవుడ్ లో సక్సెస్ అవ్వడం అంటూ జరిగింది అంటే ఆ హీరోయిన్ కి పాన్ ఇండియా రేంజ్ రావడం పక్కా.. ఎక్కడ నంచి వచ్చినా సరే తెలుగులో స్టార్ సినిమా ఛాన్స్ అందుకుంటుంది అంటే చిన్నగా ఆ హీరోయిన్ సౌత్ లో టాప్ ప్లేస్ కి వెళ్తుంది. అక్కడ నుంచి బాలీవుడ్ లో కూడా ఛాన్సులు అందుకుంటుంది. అందుకే హీరోయిన్స్ అంతా కూడా టాలీవుడ్ ఆఫర్ అనగానే మరో మాట మాట్లాడకుండా ఓకే చేస్తారు. ఈ క్రమంలో కరెక్ట్ గా టాలీవుడ్ లో ఎలా ఉండాలి.. ఇక్కడ ఆడియన్స్ కు ఏం కావాలి అని తెలుసుకుని మరీ అడుగు పెట్టింది భాగ్య శ్రీ బోర్స్. రవితేజ లాంటి హీరో సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ అంటే అది చాలా లక్కీ అన్నట్టే లెక్క. అది కూడా హరీష్ శంకర్ లాంటి డైరెక్టర్ సినిమా అంటే ఇక నో డౌట్ అన్నట్టే. తన సినిమాలో నటించిన హీరోయిన్స్ కి మంచి లైఫ్ ఇస్తూ వారి ఇమేజ్ డబుల్ అయ్యేలా చేస్తాడు హరీష్ శంకర్. అలాంటి హరీష్ శంకర్ డైరెక్షన్ లో మాస్ రాజా రవితేజ హీరోగా చేస్తున్న సినిమాతో తెలుగు తెరకు పరిచయమవుతుంది భాగ్య శ్రీ బోర్స్. బాలీవుడ్ లో రెండు ప్రాజెక్ట్ లు చేసి సందడి చేసిన అమ్మడు టాలీవుడ్ నుంచి ఆఫర్ అనగానే నెక్స్ట్ థాట్ లేకుండా ఓకే చెప్పేసింది. తెలుగులో మాస్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్స్ కు మంచి పాపులారిటీ ఉంటుంది. మిస్టర్ బచ్చన్ తో యాక్టింగ్ తో ఇంప్రెస్ చేస్తూనే గ్లామర్ విషయంలో కూడా తగ్గలేదనిపిస్తుంది భాగ్య శ్రీ బోర్స్. హరీష్ టేకింగ్ భాగ్య శ్రీ అందాలు రవితేజ మాస్ మేనియా ఇది చాలు ఆడియన్స్ పండగ చేసుకుంటారు. ఈమధ్యనే మిస్టర్ బచ్చన్ టీజర్ రిలీజ్ టైం లో డ్యాన్స్ తో కూడా ఆడియన్స్ ని మెప్పించే ప్రయత్నం చేసింది భాగ్య శ్రీ. సో ఇక్కడ తన కెరీర్ సెట్ చేసుకోవాలని గట్టిగా ఫిక్స్ అయ్యే అమ్మడు వచ్చిందని ఆమె చేస్తున్న యాక్టివిటీస్ వల్ల తెలుస్తుంది. మిస్టర్ బచ్చన్ సెట్స్ మీద ఉండగానే విజయ్ దేవరకొండతో ఛాన్స్ అందుకుంది. మిస్టర్ బచ్చన్ అనుకున్న విధంగానే హిట్ పడితే మాత్రం అమ్మడికి మరిన్ని ఛాన్సులు వస్తాయి. సో కరెక్ట్ టైం లో కరెక్ట్ సినిమాతో భాగ్య శ్రీ టాలీవుడ్ ఎంట్రీ అమ్మడి కెరీర్ గ్రాఫ్ ని ఒక రేంజ్ కి తీసుకెళ్తుందని చెప్పొచ్చు.




# బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం

## సెప్టెంబర్ 1న ఘన సన్మానికి నిర్ణయం




నందమూరి బాలకృష్ణ 50ఏళ్ల సినీ ప్రయాణం సందర్భాన్ని పురస్కరించుకుని తెలుగు సినీ పరిశ్రమ ఆయనను ఘనంగా సన్మానించాలని నిర్ణయం తీసుకుంది.నందమూరి బాలకృష్ణ తొలిసారి నటించిన 'తాతమ్మ కల' సినిమా 1974 ఆగస్టు 30న విడుదలైంది. అంటే రానున్న ఆగస్టు 30కి బాలకృష్ణ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ సందర్భంగా ఈ క్రమంలో తెలుగు చలన చిత్ర వాణిజ్యమండలి కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అధ్యక్షుడు సునీల్ నారంగ్, తెలుగు సినీ నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, తెలుగు సినీ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఇటీవల బాలకృష్ణని కలిసి, సన్మాన వేడుకు అంగీకరించాలని కోరగా అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేసథ్యంలో సెప్టెంబర్ 1న సాయంత్రం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా ఈ ఉత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సన్మాన వేడుకకు దేశ వ్యాప్తంగా అన్ని సినిమా ఇండస్ట్రీలు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సినిమా రంగానికి చేసిన, చేస్తున్న సేవలను ప్రస్తావిస్తూ ఓ ఆహ్వాన పత్రికను రూపొందించి విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ సినిమాల పరంగా సాధించిన రికార్డులను, రాజకీయాల్లో, సామాజిక కార్యమాల్లో ఆయన చేస్తున్న సేవలను పొందుపరిచారు. ఇప్పుడు ఈ ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మీరూ చూసేయండి.

# మళ్లీ ట్రాక్ పైకి శ్రీను వైట్ల .. 'విశ్వం' మేకింగ్ వీడియో రిలీజ్!




ఒకప్పుడు వరుస హిట్లను నమోదు చేస్తూ వచ్చిన శ్రీను వైట్లకి ఆ తరువాత కాలం కలిసి రాలేదు. వరుస పరాజయాలు పలకరిస్తూ వచ్చాయి. 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంటోని' ఫలితం కూడా ఆయనను నిరాశపరిచింది. ఆ తరువాత ఆయన నుంచి ఇంతవరకూ సినిమా రాలేదు. ఇప్పుడు గోపీచంద్ హీరోగా ఆయన ఒక సినిమా చేస్తున్నాడు.శ్రీను వైట్ల - గోపీచంద్ కాంబినేషన్లో 'విశ్వం' సినిమా రూపొందుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కొంతసేపటి క్రితం ఈ సినిమా మేకింగ్ వీడియోను వదిలారు. ఈ సినిమాను భారీ బడ్జెట్ తోనే నిర్మిస్తున్నారనే విషయం ఈ వీడియోను బట్టి తెలుస్తోంది.భారీ యాక్షన్ సీన్స్ ఉన్నాయనీ .. విదేశాల్లోనే ఎక్కువ భాగం చిత్రీకరణ జరుపుకుంటుందనే విషయం అర్థమవుతోంది. ఇక మరోసారి ట్రైన్ లో కామెడీ ఎపిసోడ్ ను శ్రీను వైట్ల ప్లాన్ చేశాడని తెలుస్తోంది. కావ్య థాపర్ కథానాయికగా అలరించనుంది. అటు శ్రీను వైట్ల .. ఇటు గోపీచంద్ ఇద్దరికీ ఈ సినిమా హిట్ తెచ్చిపెడుతుందేమో చూడాలి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613